తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిస్పక్షపాతం
సమాజం కోసం
24/7 వార్తలు
డిజిటల్ యుగం
సత్యం మా లక్ష్యం

గురువారం
11 జూన్ 2026

ఎడిషన్ : 01 వెల : రూ. 5/-
పేజీలు : 4

## 'లోకేష్ మామా.. నాకు హాస్టల్ సీట ఇవ్వించవా'

### తల్లిదండ్రులు పొట్టకూటి కోసం వలస వెళ్తుంటే.. చదువు ఆగిపోకూడదంటూ పసిపాప విజ్ఞప్తి

తన చదువు ఆగిపోకూడదంటూ ఆ పసిపాప చేస్తున అభ్యర్థన ప్రతి ఒక్కరి కళ్లల్లో నీళ్లు తెప్పిస్తోంది. ఈ హృదయవిదారక మటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది.

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం నేరేడుప్పుల గ్రామానికి చెందిన పృపసాయ కూలీలు వీరిప్, భాగ్యమ్మల కుమార్తె మానస. ఐదో తరగతి పూర్తి చేసుకుని, ఆరో తరగతలో అడుగుపెట్టేందుకు ఉవ్యిళ్లూరుతోంది. స్థానికంగా ఉన్న కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) పాఠశాలలో సీటు పస్తే తన చదువు సాఫీగా సాగుతుందు ఆ చిన్నారి ఆశ. దరఖాస్తు కూడా చేసుకుంది. కానీ దురదృష్టవశాత్తూ ఆ పాపకు సీటు రాలేదు. ఇక్కడే ఆ కుటుంబం మందు అసలు పపసస్థ చవు పడింది.

గ్రామంలో ఉపాధి లేక తల్లిదండ్రులు పొట్ట చేతబట్టుకుని పలస పనులకు వెళ్లాల్సిన దుస్థితి, తల్లిదండ్రులతో పాటు వెళ్తే చదువు అర్థాంతరంగా ఆగిపోతుంది. ఇక్కడ ఉండామంటే చూసుకోడరానికి ఎవరూ లేరు. తన భవిష్యత్తు కోసం ఆ చిన్నారి గుండె తరుక్కుపోయేలా విజ్ఞప్తి చేస్తోంది.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉద్దేశించి.. "లోకేష్ మామా.. నాకు హాస్టల్ సీటు ఇప్పించండి.. నేను బాగా చదువుకుంటా, నా చదువు ఆపకండి" అంటూ అమాయకంగా చేతులు జోడించి వేడుకుంటోంది.

> "లోకేష్ మామా.. నాకు హాస్టల్ సీట ఇవ్వించండి.. నేను బాగా చదువుకుంటా, నా చదువు ఆపకండి

ఒకవైపు బడిబాట కార్యక్రమాలు, చదువుల పండుగలు అంటూ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తుంటే, మరోవైపు చదువుకోవాలన్న తపన ఉన్నా కేవలం ఒక్క హాస్టల్ సీటు దక్కక ఓ పేద విద్యార్థిని చదువు ఆగిపోయే దయనీయ స్థితికి చేరుకుంది. మరి ఈ చిన్నారి ఆవేదన విద్యాశాఖ మంత్రి దాకా చేరుతుందా? మానవసకు హాస్టల్ సీటు దక్క, అమ్మ దాదర్ కాపాలనే కల సాకారమవుతుందా ? వేచి చూడాలి..!

## తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగాలు..

### ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

- అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ (AEE) పోస్టులకు నోటిఫికేషన్
- మొత్తం 19 పోస్టులు, జీతం రూ.54,220 నుంచి రూ.1,33,630
- ఈ కోజ నుంచి దరఖాస్తులు, చివరి తేదీ జూలై 17, 2026

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (TSPCB)లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ (AEE) పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 10 మంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**అర్హత:**

సివిల్/మెకానికల్/కెమికల్/బయోటెక్నాలజీ/మైనింగ్/ఎన్విరాన్మెంట్ ఇంజినిరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ. ఎఎంఐఇ (ఇండియా) సివిల్ పరీక్షలో తత్తిర్లలిదా లేదా ఎత్తివా ఇంజినిరింగ్‌లో బీజ/టెక్ చేసి, ఎన్విరాన్మెంటల్ ఇంజినిరింగ్‌లో పీజి చేసిన అభ్యర్థులు కూడా అర్హులు.

**వయో పరిమితి:**

2026 జూలై 1 నాటికి 18 నుంచి 44 సంవత్సరాలు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌కు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు.

**ఎంపిక విధానం:**

రాత పరీక్ష (అబ్జెక్టివ్ విధానం – సీబీఆర్‌టీ/ఓఎంఆర్).

**జీతం:**

రూ.54,220 – రూ.1,33,630 (నెలకు)

**ఫీజు వివరాలు:**

ఓసీ, బీసీ : రూ.1000 | ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ : రూ.500
పరీక్ష ఫీజు : రూ.120 (అదనంగా) | నిరుద్యోగులకు మినహాయింపు

**ముఖ్యమైన తేదీలు:**

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం : జూన్ 10, 2026
- ఆన్‌లైన్ దరఖాస్తు గడువు : జూలై 17, 2026
- రాత పరీక్ష (అంచనా) : సెప్టెంబర్ 2026

దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్: https://www.tgpsc.telangana.gov.in

## విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### జూన్ 30 వరకు వేసవి సెలవులు పొడిగింపు

విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా, ఈ సంవత్సరం ఎండల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకు ఇప్పటికే ప్రకటించిన వేసవి సెలవులను జూన్ 30, 2026 వరకు పొడిగిస్తున్నట్టు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఉపాధ్యాయులు జూలై 1 నుంచి పాఠశాలలకు హాజరుకావాలని, కొత్త విద్యా సంవత్సరానికి సన్నద్ధం కావాలని ఆదేశాలు జారీ చేశారు.

## UGC NET 2026 రాసే వారికి బిగ్ అలర్ట్.. ముందుగా ఈ స్టేపి తప్పనిసరిగా చెక్ చేయండి!

- సిటీ ఇంటిటిషన్ స్లిప్ ఈ వారంలో విడుదల
- పరీక్షలు: జూన్ 22 నుంచి జూన్ 30 వరకు
- అడ్మిట్ కార్డులు పరీక్షకు 4 రోజులు ముందు

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్వహిస్తున్న (UGC NET) జూన్ 2026 సెషన్ పరీక్షలకు సంబంధించిన "సిటీ ఇంటిటిషన్ స్లిప్"ను NTA ఈ వారంలో విడుదల చేస్తుంది. అభ్యర్థులు ugcnet.nta.nic.in లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**పరీక్ష వివరాలు:**

- పరీక్ష తేదీలు : జూన్ 22 – జూన్ 30, 2026
- విధానం : కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT)
- మొత్తం పేపర్లు : 2 (ఉదయం, 3 గంటలు, మధ్యలో బ్రేక్ లేదు)
- నెగటివ్ మార్కింగ్ : లేదు | సబ్జెక్టులు : 87
- కేంద్రాలు : దేశవ్యాప్తంగా 271

**పేపర్ వివరాలు:**

- పేపర్ 1 : జనరల్ స్టడీస్ & జనరల్ ఎబిలిటీస్ – 50 ప్రశ్నలు (100 మార్కులు)
- పేపర్ 2 : సంబంధిత సబ్జెక్టు – 100 ప్రశ్నలు (200 మార్కులు)

అడ్మిట్ కార్డులు పరీక్షకు 4 రోజులు ముందు నుంచి అందుబాటులో ఉంటాయి. అర్హత సాధించిన వారికి అసిస్టెంట్ ప్రొఫెసర్, JRF మరియు పీఎహెచ్‌డీ ప్రవేశాలకు అర్హత కల్పించబడుతుంది.

## హైదరాబాద్ మహిళలకు గుడ్ న్యూస్..

### 7వ తరగతి, ఇంటర్ అర్హతతో ఉద్యోగాలు..

- ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- నెలకు రూ.8,000 (ఇన్‌స్ట్రక్టర్), రూ.6,000 (ఆయా) గౌరవ వేతనం
- దరఖాస్తులు స్వీకరణ : జూన్ 9 నుంచి జూన్ 15, 2026 వరకు

2026-27 అకడమిక్ ఇయర్ నుంచి హైదరాబాద్ జిల్లాలోని 275 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించబోస్తారు. ఇందులో ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు.

| పోస్టు | అర్హత | వేతనం |
|---|---|---|
| ఇన్‌స్ట్రక్టర్ | ఇంటర్మీడియట్ + ECCE/ సర్టిఫికేట్ ట్రైనింగ్‌కు ప్రాధాన్యం | రూ.8,000 (నెలకు) |
| ఆయా | కనీసం 7వ తరగతి | రూ.6,000 (నెలకు) |

- వయస్సు : 18 – 44 సంవత్సరాలు
- వయో సడలింపు : ఎస్సీ, ఎస్టీ, బీసీ – 5 సంవత్సరాలు | మాజీ సైనికులు – 3 సంవత్సరాలు | దివ్యాంగులు – 10 సంవత్సరాలు
- స్థానిక మహిళలకు, అదే గ్రామ/మండల అభ్యర్థులకు ప్రాధాన్యం
- కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేయగలరు
- దరఖాస్తులు సమర్పించవలసిన కార్యాలయం : సంబంధిత మండల విద్యాధికారి (MEO)
- దరఖాస్తు గడువు : జూన్ 9 – జూన్ 15, 2026 (ఉ.10.30 గం. – సా.5.00 గం.)

పూర్తి వివరాలకు : http://deohyderabad.org/న సందర్శించండి

## ఇతర ముఖ్యాంశాలు

### రైతులకు శుభవార్త

ఖరీఫ్ సీజన్ కోసం ఉచిత విత్తనాలు, ఎరువుల పంపిణీ ఈ నెల 20 నుంచి ప్రారంభం.

- పేజీ 2

### హెల్త్ టిప్

వేసవిలో ఆరోగ్యం కోసం రోజూ తగినంత నీరు తాగాలి. చల్లని పదార్థాలు మితంగా తీసుకోవాలి.

- పేజీ 2

### క్రీడా వార్తలు

భారత జట్టు vs ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూల్ విడుదల. తొలి మ్యాచ్ జూన్ 19న.

- పేజీ 3

### బిజినెస్ న్యూస్

స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగింపు. సెన్సెక్స్ 245 పాయింట్లు పెరుగుదల.

- పేజీ 3

### వాతావరణం

గరిష్టం 36°C | కనిష్టం 26°C

హైదరాబాద్

తేలికపాటి మేఘాలు | వేడి & తేమ అధికం